# ఉపాధి హామీ కూలీల ఆదర్శ శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి సమయం మహబూబాబాద్ ఫిబ్రవరి 21 :** జిల్లాలో అమలవుతున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రగతి పై శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్ లక్ష్యము సాధించడంలో వెనుకబడిన మండలాలు వారం రోజులలోపు ఉపాధి హామీ కూలీల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీల సమీకరణ ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి భాధ్యత అని ఈ విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అలసత్వం వహించరాదని అదేవిధంగా అన్ని గ్రామాలలో నిర్వహించబడుతున్న నర్సరీ లలో 100% బ్యాగ్ ఫిల్లింగ్ మరియు విత్తనాల డిబ్లింగ్ జరగాలని ఈ విషయంలో సంబంధిత మండల పంచాయతీ అధికారి మరియు మండల పరిషత్ అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తగు శ్రద్ధ వహించాలని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరి చేయబడి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టబడిన పనులన్నీ వెంటనే మొదలుపెట్టాలని మరియు ఇప్పటికే పూర్తయిన పనులన్నింటినీ ఆన్లైన్లో కంప్లీట్ అని చూపించాలని అందరూ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లను ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లను మరియు జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ ను



ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారి నిర్వాహక ఇంజనీర్లు సహాయ కార్యనిర్వాయక ఇంజనీర్ మండలాల నుండి ప్రోగ్రాం అధికారులు మండల అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారులు మరియు అదనపు ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.